క్లుప్తంగా

చిన్నారికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



మణికంఠ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : మండల పరిధిలోని పిన్నాయిపాలెం గ్రామంలో ఏడేళ్ల చిన్నారి మణికంఠ బుధవారం ఈత కొట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందాడు. గురువారం మణికంఠ మృతదేహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు.

90 శాతం పంపిణీ పూర్తి

అర్వపల్లి : 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఓటర్లకు ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం 90 శాతం పూర్తయినట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం, అర్వపల్లి, కుంచమర్తి, రామన్నగూడెం తదితర గ్రామాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. జాజిరెడ్డిగూడెం మండలంలో 24,171 మంది ఓటర్లు ఉండగా 90 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గిర్దావర్లు కరుణాకర్, పాటి వెంకట్‌రెడ్డి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో ఆర్డీఆర్ పూజలు



పూజల్లో పాల్గొన్న ఆర్డీఆర్

చివ్వెంల : గ్రామాల్లోని ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళితండాలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామస్తులకు ఆంజనేయ స్వామి ఆశిస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు, గోగుల శ్రీనివాస్, మధూకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ వాలీబాల్ క్యాంపు ప్రారంభం

సూర్యాపేట : సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి కాలం సందర్భంగా గురువారం ఉచిత వాలీబాల్ క్యాంపును హెచ్‌ఎం దైద పాపయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల సహకారం సద్వినియోగం చేసుకొని ఆటలో మెళకువలు నేర్చుకోవాలని తెలిపారు. సహకారం అందించిన చాంద్‌పాషాకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం క్యాంపు ఇన్‌చార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ మాట్లాడారు. క్యాంపు యువకులతో పాటు పాఠశాల విద్యార్థులకు సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ కార్యదర్శి గడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల పరిశీలన



ఈటూరులోని పోలింగ్ స్టేషన్‌లో వసతులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ధార శ్రీనివాస్

నాగారం : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని ఈటూరు, మాచిరెడ్డిపల్లి, వర్ధమానుకోట, నాగారంబంగ్లా, శాంతినగర్, పసునూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను గురువారం స్థానిక ఎంపీడీఓ ధార శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్, ఫ్యాన్స్, ఫర్నిచర్, ర్యాంప్, వాటర్, టాయిలెట్స్, శానిటేషన్ తదితర వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి

పెన్‌పహాడ్ : నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ముత్తినేని పిచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముత్తినేని శ్రీనివాస్, నకిరేకంటి వెంకన్న పాల్గొన్నారు.

ప్రకృతివనాలపై పట్టింపు కరువు!

- నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం

పెన్‌పహాడ్ : ప్రజలకు ఆహ్లాదం కల్పించేందుకు గత ప్రభుత్వం గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. కానీ ప్రజాప్రతినిధులు, అధికారుల అనాలోచితమో, ప్రభుత్వ స్థలాల కొరతనో కానీ ప్రకృతి వనాలను ఊళ్లకు దూరంగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకపోవడంతో ఇలా ఏర్పాటు చేయాల్సి వచ్చిందని అధికారులు తెలుపుతున్నారు. పల్లె ప్రకృతి వనాలను కనీసం ఎకరా స్థలంలో ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ తక్కువ విస్తీర్ణంలోనే ఏర్పాటు చేశారు. పైగా వాటి నిర్వహణ కూడా పట్టించుకునే వారు కరువయ్యారు. మొదట్లో ప్రజాప్రతినిధులు,



మహ్మదాపురంలో ఎండిపోతున్న ప్రకృతి వనం

అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బందితో నీటిని పట్టించడం, మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టడం చేసేవారు. వారికి ఈజీఎస్ ద్వారా వేతనాలు చెల్లించేవారు. కానీ ఆ తర్వాత పల్లె ప్రకృతి వనాల బాధ్యతను గ్రామ పంచాయతీలకు అప్పగించారు. అప్పటి నుంచి వాటి నిర్వహణను పట్టించుకున్న వారు లేకుండాపోయారు. గ్రామ పంచాయతీల్లో నిధులు, సిబ్బంది కొరత కారణంగా పల్లె ప్రకృతి వనాల నిర్వహణ చేపట్టడం కష్టమవుతోందని సిబ్బంది తెలుపుతున్నారు.

గ్రామాలకు దూరంగా ఉండటంతో..

పెన్‌పహాడ్ మండలంలోని దూపహాడ్, గాజులమల్కాపురం, మహ్మదాపురం, నారాయణగూడెం, నాగులపహాడ్ గ్రామాల్లో కిలో మీటర్ల దూరంలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. దూరం కావడంతో ప్రజలు తీరిక సమయంలో కూడా పల్లె ప్రకృతి వనాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు.

అధికారులు పట్టించుకోవడం లేదు

గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను అధికారులు పట్టించుకోవాలి. ప్రకృతి వనాలను ఊరికి దూరంగా ఏర్పాటు చేశారు. అక్కడికి నడిచిపోవడం కష్టమే. అందుకే ఎవరూ వెళ్లడం లేదు. నిర్వహణను అధికారులు పట్టించుకోవాలి. మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి.

– సైదులు, దూపహాడ్

గ్రామపంచాయతీలదే బాధ్యత



పల్లె ప్రకృతి వనాల నిర్వహణ బాధ్యత ప్రస్తుతం గ్రామ పంచాయతీలదే. ఈజీఎస్ తరఫున రెండేళ్లు నిర్వహించాం. మొక్కల సంరక్షణ, నిర్వహణను పంచాయతీ అధికారులే చూసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకపోవడంతో వనాలను గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేయాల్సి వచ్చింది.

– రవి, ఏపీఓ

స్థాయి మరిచి జగదీష్‌రెడ్డి విమర్శలు

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



మాట్లాడుతున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

భానుపురి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జానారెడ్డిపై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి తన స్థాయిని మరిచి విమర్శలు చేస్తున్నాడని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జానారెడ్డి చరిత్ర ముందు నీ స్థాయి ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘ కాలం వివిధ శాఖలకు మంత్రిగా ఉండి ఉమ్మడి నల్లగొండ జిల్లాను జానారెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. 10 ఏళ్ల పాటు మంత్రిగా ఉన్న జగదీష్‌రెడ్డి కనీసం సూర్యాపేట నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశాడో చర్చకు రావాలని సవాల్ విసిరారు. సూర్యాపేట, తుంగతుర్తిలకు ఎస్సారెస్పీ ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. 440, 132 కేవీ లాంటి సబ్‌స్టేషన్లను సైతం తన హయాంలోనే తీసుకొచ్చానని తెలిపారు. కేవలం కమీషన్ల కోసం సద్దల చెరువు సుందరీకరణ చేపట్టారని, చెరువు కెపాసిటీని తగ్గించారని ఆరోపించారు. నేషనల్ హైవే వెడల్పు పేరుతో పేదలకు నష్టపరిహారం ఇవ్వకుండా ఇళ్లను కూల్చేశారని అన్నారు. 2014కు ముందు, ఇప్పుడు జగదీష్‌రెడ్డి ఆస్తుల వివరాలు ఎన్నో చెప్పాలన్నారు. సంత్ నిరంకార్ పేరిట పేదల భూములు లాక్కున్నారని, 58, 59 జీఓ ద్వారా 40మంది అనుచరులకు, కోటీశ్వరులకు భూములను కట్టబెట్టారని తెలిపారు. సూర్యాపేటలో జరిగిన అవినీతిపై కమిటీ వేసి నిజాలను బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. ఒకే గ్రామం నుంచి 60మందికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చి అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసి మహిళా జూనియర్ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ తీసుకురాలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో రఘువీర్‌రెడ్డికి 40వేల మెజారిటీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చకిలం రాజేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీకి ఓటమి తప్పదు



నూతనకల్‌లో ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మల్లు లక్ష్మి, తదితరులు

నూతనకల్ : మతోన్మాద బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తప్పదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ఓటర్లను అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఎం ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చిల్పకుంట్ల, వెంకెపల్లి, యడవెల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ గత పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, వేల్పుల వెంకన్న, జిల్లెపల్లి నర్సింహారావు, కొప్పుల రజిత, బొజ్జ శ్రీను, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, తొట్ల లింగయ్య పాల్గొన్నారు.

గెలిపిస్తే నిరుద్యోగుల గొంతుకనవుతా

- వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కుమార్

భానుపురి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుద్యోగుల గొంతుకనై పోరాడుతానని వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కుమార్ అన్నారు. గురువారం సూర్యాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 317, 46 జీఓలపై మంత్రుల ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని కోరిందని, కానీ నాలుగు నెలలు గడుస్తున్నా నివేదిక ఇవ్వలేదన్నారు. ఈ అంశాలపై కోర్టుల్లో నిరుద్యోగులకు న్యాయం జరగకపోతే ఇందిరాపార్క్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పాఠకులు, నిరుద్యోగులు తగిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సూర్యాపేటలో జోలె పట్టి డబ్బులు పోగు చేసైనా సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఆయన వెంట నిరుద్యోగ, విద్యార్థి యువకులు ఆకాష్, శంకర్, ప్రవీణ్, నవీన్ పట్నాయక్, భాను, విక్రమ్, ఆస్మా, శ్రీకాంత్, నాయకులు, తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



కొత్తగూడెంలో ఉపాధి పనుల ప్రదేశాన్ని పరిశీలిస్తున్న స్టేట్ విజిలెన్స్ అధికారి ఉష

తుంగతుర్తి : వేసవి కాలం దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని స్టేట్ విజిలెన్స్ అధికారి ఉష అన్నారు. గురువారం కొత్తగూడెం గ్రామంలోని చెరువులో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీల హాజరు శాతాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వేసవిలో ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీలకు తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లుతోపాటు వివిధ సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కూలీలకు పనిచేసే ప్రదేశంలో టార్పాలిన్ టెంట్లతో కానీ కొబ్బరి ఆకులతో గాని నీడ సదుపాయం కల్పించాలన్నారు. పనిచేసే ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ బాక్సులను అందుబాటులో ఉంచాలని అన్నారు. తెల్లటి వస్త్రాలతో నెత్తికి తలపాగా చుట్టుకోవాలని కూలీలకు సూచించారు. 90 రోజుల పని దినాలను దశలవారీగా పూర్తి చేయాలన్నారు. నిర్దేశించిన ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు తీయాలన్నారు. అనంతరం కూలీల కోసం వేసిన టెంట్‌తో పాటు మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ పీడీ శిరీష, ఎంపీడీఓ భీంసింగ్, ఎంపీఓ, ఏపీఓ, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

ఎండలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



నూతనకల్ : కొనుగోలు కేంద్రంలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఆశా వర్కర్లు



తిరుమలగిరి : మాట్లాడుతున్న తహసీల్దార్ సుధ

అర్వపల్లి : ఉపాధి పథకం పనులు చేసే కూలీలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఓ చిలుక ఉపేందర్ కోరారు. గురువారం మండల పరిధిలోని బొల్లంపల్లిలో చెరువు నందు జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించి మాట్లాడారు. ఎండల దృష్ట్యా కూలీలు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పనులు చేసుకోవాలని సూచించారు. కొలతల ప్రకారం పనులు చేస్తే కూలి రూ.300 వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈసీ నగేష్, ఉపాధి మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ

నూతనకల్ : వడదెబ్బ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ఓఆర్‌ఎస్ ద్రావణం సేవించాలని వైద్య సిబ్బంది కోరారు. గురువారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు, హమాలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటం వల్ల ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్నాల మల్లారెడ్డి, యాస సాంబారెడ్డి, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎండల తీవ్రతపై అవగాహన కల్పించాలి

తిరుమలగిరి : గత కొద్ది రోజులుగా ఎండల తీవ్రత అధికంగా ఉందని, ఈ తీవ్రతపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని తిరుమలగిరి తహసీల్దార్ ఎల్.సుధ కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటం వల్ల 9 తరువాత బయటకు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో మంచి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, ఎంపీడీఓ లాసర్, మండల పంచాయతీ అధికారి మారయ్య, ఎస్‌ఐ సత్యనారాయణ, ఏపీఓ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీబీకేలు పాల్గొన్నారు.

డబ్బుకు ఆశపడితే మోసపోతాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : ఎన్నికల్లో రాజకీయ పార్టీల నాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జైభారత్ జాతీయ ఉపాధ్యక్షుడు గుండు వెంకన్న అన్నారు. ఓటును అమ్ముకోవద్దంటూ జైభారత్ ఉద్యమ సంస్థ వేసిన కరపత్రాలను గురువారం నెమ్మికల్ గ్రామంలో ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా నైతిక ప్రవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత ఆధారంగానే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జై భారత్ బీసీ పోరాట వేదిక సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి లింగయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు దండా వెంకటరెడ్డి, బెల్లంకొండ చక్రయ్య, సతీష్, రవి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



తిరుమలగిరి : మామిడాలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..

పెన్‌పహాడ్ : అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధిచెప్పాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పొట్లపహాడ్, అన్నారం బ్రిడ్జి గ్రామాల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, తూముల ఇంద్రసేనారావు, పాదిల నాగార్జున, మామిడి నాగయ్య, రామినేని కృష్ణయ్య, యగ్గడి మురళీ, కొండ జానకిరాములు, దాసరి శ్రీను, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

చివ్వెంల : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు భుక్యా సంజీవ్ నాయక్ కోరారు. బుధవారం మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్, వాల్యతండా, మంగళితండా, జగనాతండా గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, దస్తగిరి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లేష్‌ను గెలిపించాలి

తిరుమలగిరి : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కోరారు. గురువారం తిరుమలగిరి మండలం మామిడాల, భోక్యానాయక్ తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దూపటి రవీందర్, తెడ్డు భాస్కర్, నర్సింహారెడ్డి, యాకయ్య, సురేందర్, యాకూబ్‌నాయక్, బర్ల వెంకన్న పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. గురువారం మండల పరిధిలోని గానుగుబండలో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అబద్ధాల వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. నేడు తుంగతుర్తిలో జరిగే బీఆర్‌ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి క్యామ మల్లేష్ రోడ్‌షో కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, కుశలవరెడ్డి, దుర్గయ్య, పరమేష్, సోమయ్య, సూర్యప్రకాశ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెంలో ప్రచారం..

అర్వపల్లి : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెంలో గురువారం రాత్రి ఇంటింటి ప్రచారం, ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు రామలింగయ్య, పందిరి యుగంధర్, పున్న హరిప్రసాద్, కుంభం నాగరాజు, సోమిరెడ్డి, కోటర్తి మల్లయ్య, పెద్ది శ్రీను, వీరసోములు, కమటం రాజు, ఎల్లంరాజు, లొడంగి నాగరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : గానుగుబండలో..



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..



పెన్‌పహాడ్ : పొట్లపహాడ్‌లో..

కొనుగోలు కేంద్రాల పరిశీలన

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం, తిమ్మాపురం, అడివెంల, కుంచమర్తి తదితర గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మండల వ్యవసాయ అధికారి రావి శశిధర్‌రెడ్డి, ఏపీఎం వలిశెట్టి మల్లేష్ సందర్శించారు. ఆయా కేంద్రాల్లోని రిజిస్టర్లను పరిశీలించారు. రైతులు ధాన్యం తెచ్చిన సీరియల్ ప్రకారం కాంటాలు వేయాలని సూచించారు. కాంటాలు కాగానే ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి మిల్లులకు పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం వీఓఏ సరిత, సంఘబంధం అధ్యక్షురాలు మమత, నిర్వాహకులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించిన జీపీ సిబ్బంది



వర్ధమానుకోటలో ఎండలో టెంట్ వేసుకొని పైప్‌లైన్ పనులు చేస్తున్న జీపీ సిబ్బంది

నాగారం : వర్ధమానుకోట గ్రామంలో మూడు రోజుల క్రితం తాగునీటి సరఫరాకు సంబంధించిన ఆన్, ఆఫ్‌లు విరిగిపోయాయి. దీంతో గ్రామంలో మంచినీటి సరఫరా నిలిచిపోయింది. అసలే వేసవికాలం కావడంతో ప్రజలు కనీస నీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓవైపు ప్రభుత్వ అధికారులు ఎన్నికల విధుల్లో ఉండటం, జీపీలో నిధులు లేకపోవడంతో సమస్య జఠిలంగా మారింది. నీటి సమస్యను పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ద్వారా నిధులు సమీకరించి అవసరమైన పైప్‌లైన్ సామగ్రి తెప్పించారు. రెండు రోజుల పాటు మండుటెండలో రాత్రి, పగలు శ్రమించి జీపీ సిబ్బంది ఎండ బారిన పడకుండా టెంటు వేయించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించారు. నీటి సమస్యను పరిష్కరించారు. గ్రామంలో 48గంటల్లో తాగునీటి సమస్యను పరిష్కరించిన కార్యదర్శిని, జీపీ సిబ్బందిని ఎంపీడీఓ ధార శ్రీనివాస్, గ్రామస్తులు అభినందించారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి



నాగారంలో మాట్లాడుతున్న కడారి రజినీకర్‌రెడ్డి



అర్వపల్లి : కోడూరులో ఇంటింటి ప్రచారం..

నాగారం : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కడారి రజినీకర్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కుల, మతాలను రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి లక్ష మెజార్టీ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి సోమయ్య, సురేందర్ రెడ్డి, మల్లేష్, బిక్కి శ్రీను, చిప్పలపల్లి ఉపేందర్, వెంకట్‌రెడ్డి, కిష్టయ్య, రమేష్, కొమ్ము యాకస్వామి, కడారు రూపేష్‌రెడ్డి, కన్నెబోయిన అంజయ్య, పాదిల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రుణమాఫీ

అర్వపల్లి : ఆగస్టు 15 నాటికి రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలవుతుందని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల తుంగతుర్తి అసెంబ్లీ ఇన్‌చార్జ్ సామ అభిషేక్‌రెడ్డి అన్నారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మండల పరిధిలోని కోడూరులో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశగాని పాపయ్యగౌడ్, ఎస్‌కే.రషీద్, గుయ్యని బాబు, సామ రవీందర్‌రెడ్డి, సంగు వెంకన్న, సంగు సోమయ్య, బొర్ర వెంకన్న, చెంచల శ్రీనివాస్, పేర్ల గిరి, పేర్ల వెంకన్న, సంగు జానయ్య, మారోజు బ్రహ్మచారి, దేశగాని వెంకన్న, బాకు మల్లయ్య, పేర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మేడే వారోత్సవాలు



అర్వపల్లి : పర్సాయపల్లిలోని కొనుగోలు కేంద్రంలో జెండా ఎగురవేస్తున్న నాయకులు

అర్వపల్లి : కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తోందని మాజీ జెడ్పీటీసీ కొరపెడిత అవిలయ్య విమర్శించారు. మేడే వారోత్సవాల్లో భాగంగా గురువారం పర్సాయపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు కుంభం అండాలు, యాకూబ్, చంద్రు, అరిగె వీరస్వామి, ఎం.సైదులు, చెన్నయ్య, భద్రారెడ్డి, సుగుణమ్మ, శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముక్కుడుదేవులపల్లిలో..

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ముక్కుడుదేవులపల్లిలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రన్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతుకూలీ సంఘం నాయకులు ఎల్లుట్ల ఉపేందర్, లింగన్న, మహేష్, ఎల్లయ్య, నీలమ్మ, లింగమ్మ, అరుణోదయ వెంకన్న, భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.